www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 295 | బుధవారం | 23 ఏప్రిల్, 2025

# భారీ ఉగ్రదాడి

## కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు

**కాల్పుల్లో 27మంది పర్యాటకులు మృతి**

**మరో 20మంది పరిస్థితి విషమం**

**హిందూ పర్యాటకులే లక్ష్యంగా దారుణం**

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఇందులో 27 మంది పర్యాటకులు మరణించారు. 20 మంది గాయపడ్డారు. లష్కరే తోయిబాకు చెందిన హిట్ స్క్వాడ్ రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్) ఈ దాడికి బాధ్యత వహించింది. ఉగ్రవాదుల దాడి తర్వాత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమిత్ షాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ క్రూరమైన ఉగ్రదాడికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, కఠినంగా శిక్షిస్తామని అమిత్ షా అన్నారు. హోంమంత్రి అమిత్ షా కొద్దిసేపటికే శ్రీనగర్ చేరుకున్నారు. ఇక్కడ హోంమంత్రి అన్ని ఏజెన్సీలతో భద్రతా సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి వ్యతిరేకంగా శ్రీనగర్‌లోని స్థానిక ప్రజలు కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. ఈ దాడిని ఖండిస్తున్నామని మక్కా మార్కెట్ జనరల్ సెక్రటరీ ఫయాజ్ అహ్మద్ భట్ తెలిపారు.

వివరాలు 4వ పేజీలో






## వెళ్లి మోదీకి చెప్పండి

కర్ణాటక టూరిస్టులపై పాశవికంగా కాల్పులు

హిందువులే లక్ష్యంగా ఉగ్రదాడి




## ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదు

హోం మంత్రి అమిత్‌షాకు మోదీ ఫోన్




## ఇంటర్‌లో మరోమారు అమ్మాయిల సత్తా

- తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల
- ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత
- సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

02

## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

■ శక్తిదూబె ఫస్ట్ ర్యాంకు ■ పలు ర్యాంకులతో తెలుగుతేజాలు





### జాతీయస్థాయిలో 11వ ర్యాంక్

■ సివిల్స్‌లో మెరిసిన ఓరుగల్లు తేజం సాయిశివాని

## ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటి వరకు మొత్తం రూ. 12,062 కోట్ల విలువైన పెట్టుబడులు, దాదాపు 30,500 ఉద్యోగాలు ఈ పర్యటన ద్వారా సాధ్యమయ్యాయి. మారుబెని కంపెనీ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మారుబెని కంపెనీతో ఒప్పందం కుదిరింది. **ప్రారంభ పెట్టుబడి:** 1,000 కోట్లు, మొత్తం అంచనా **పెట్టుబడి:** 5,000

మిగతా 2 లో



## చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే: భట్టి

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన

మిగతా 2 లో



## ప్రభుత్వ ప్రాధాన్యాలను గుర్తించి పని చేయండి

- భూ భారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే
- ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి
- కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

వివరాలు 4వ పేజీలో

# ఇంటర్‌లో మరోమారు అమ్మాయిల సత్తా



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96% ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83%, బాలురు 57.83% ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధిం చారు. సెకండియర్‌లో 65.65% ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21%, బాలురు 57.31% ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలా లు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరి గింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలి చాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభు త్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుం దని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులం దరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు-చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీవెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ.100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ.600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ-సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.




## ముగిసిన సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

మొదటి పేజీ తరువాయి

కోట్లు ఉద్యోగాలు: 30,000. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం. **పెట్టుబడి:** 10,500 కోట్లు. తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా : రుద్రారంలో విద్యుత్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పందం. **పెట్టుబడి:** 562 కోట్లు జపాన్‌లో 500 ఉద్యోగ నియామకాలకు టామ్‌కామ్, టెర్న్, రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. జపాన్ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత, నేరుగా సంగారెడ్డికి వెళ్లనున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో సీఎం హాజరుకానున్నారు.

## ఉగ్రదాడిని ఖండించిన సీఎం

**ప్రజానావ, హైదరాబాద్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన సీఎం, "ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవు" అని స్పష్టం చేశారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దేశ ప్రజల ఐక్యతకు తెలంగాణ ప్రభుత్వం తోడ్పాటు నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు ముఖ్యమంత్రి గారు ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు.

## తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు

### 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు నంచి 3 రోజుల పాటు 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

## సౌదీ పర్యటనకు ప్రధాని

### జెట్ ఫైటర్లతో ఘనంగా స్వాగతించిన సౌదీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ-వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.



## సివిల్స్ తుది ఫలితాలు విడుదల

### పలు ర్యాంకులతో తెలుగుతేజాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మంగళవారం విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం వెయ్యికిపైగా ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీ కోసం గత ఏఢాది ఫిబ్రవరిలో యూపిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 16వ తేదీన ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిన యూపిఎస్‌సి సెప్టెంబర్ 20 నుంచి 29 తేదీ వరకూ మొయిన్స్ నిర్వహించింది. మొయిన్స్‌లో సత్తా చాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారిగా పర్సనల్ ఇంటర్వ్యూలు అయ్యాయి. తుది ఫలితాను మంగళవారం విడుదల చేసింది. 1009 మంది ఇందులో ఎంపిక కాగా.. జనరల్ కేటగిరీలో 335, ఇడబ్ల్యూఎస్ 109, ఒబిసి 318, ఎస్సి కేటగిరీలో 160, ఎస్టి కేటగిరలో 87 మంది ఎంపికయ్యారు. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు తమ సత్తా చాటారు. దేశంలో ప్రతిష్టాత్మక సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ సివిల్ సర్వీసులు సాధించాలని యువత కలలుకంటుంటారు. ప్రతీయేటా వేలాది మంది సివిల్స్ కోసం పోటీపడుతుంటారు. గత సంవత్సరం సివిల్స్ పరీక్షలకు హాజరై ఫలితాల కోసం ఎదురుచూస్తున్నవారికి యూపీఎస్సీ గుడ్ న్యూస్ అందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ పరీక్షల తుది ఫలితాలను ప్రకటించింది. ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్, ఇండియన్ ఫారిన్ సర్వీస్ , ఇండియన్ పోలీస్ సర్వీస్, వివిధ గ్రూప్ 'ఆ', గ్రూప్ 'ఇ' సెంట్రల్ సర్వీసెస్‌లకు నియామకాలకు మొత్తం 1,009 మంది అభ్యర్థులను ఎంపిక చేశారు. ఫలితాల్లో శక్తి దూబే ఫస్ట్ ర్యాంక్ కైవసం చేసుకుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఇ. సాయి శివాని 11, బన్నా వెంకటేశ్ 15, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి46, శ్రవణ్ కుమార్ రెడ్డి 62 , సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతన్ రెడ్డి 110, చెన్నం రెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకులతో సత్తాచాటారు.

## జాతీయస్థాయిలో 11వ ర్యాంక్

### సివిల్స్‌లో మెరిసిన ఓరుగల్లు తేజం సాయి శివాణి



**ప్రజానావ, హైదరాబాద్:** దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్స్ ఫలితాల్లో ఓరుగల్లు తేజం సాయి శివాని మెరిసింది. జాతీయస్థాయిలో 11 ర్యాంకు సాధించి ఓరుగల్లు పేరును జాతీయస్థాయిలో నిలిపింది. వరంగల్ నగరానికి చెందిన ఇట్టబోయిన రాజకుమార్, రజిత దంపతుల పుత్రిక సాయి శివాణీ చిన్నతనం నుంచి చదువులో ప్రతిభ చూపేది. కుమార్తెకు చదువుపై ఉన్న మమకారాన్ని పెంపొందించే విధంగా తల్లిదండ్రుల ప్రోత్సాహం లభించడంతో సివిల్స్ వరకు ఎక్కడ కూడా వెనక్కి తిరిగి చూడకుండా చదువుల్లో రాణిస్తూ.. జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టింది. వెనుకబడిన తరగతి కులానికి చెందిన సాయి శివాణి పట్టుదలతో చదివి సివిల్స్ లో జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల వరంగల్ జిల్లా వ్యాప్తంగా హర్షాతి రేఖలు వ్యక్తం అవుతున్నాయి.

## చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్‌ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు-తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న ఈ పురస్కారాల ఎంపిక కోసం 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పా-టైంది. జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు ఇటీవల వెల్లడించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ప్రస్తుతం జ్యూరీ సభ్యులు పరిశీలిస్తున్నారు.

## శిక్షణ విమానం కుప్పకూలి పైలట్ మృతి



**గాంధీనగర్, ఏప్రిల్ 22 :** ఓ శిక్షణా విమానం కుప్పకూలడంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో జరిగింది. అమ్రేలి పట్టణంలోని గిరియా రోడ్ ప్రాంతంలోని నివాస ప్రాంతంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో విమానం కూలిపోయిందని అమ్రేలి పోలీసు సూపరింటెండెంట్ సంజయ్ ఖరత్ అన్నారు. అధికారుల వివరాల ప్రకారం.. అమ్రేలి విమానాశ్రయం నుండి బయలుదేరిందన ఓ ప్రైవేటు- సంస్థకు చెందిన శిక్షణ విమానం కాసేపటికే కూలిపోయింది. శాస్త్రి నగర్ ప్రాంతం సమీపంలో కూలిపోయిన విమానంలో మంటలు చెలరేగి దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ చనిపోయాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఎస్పీ తెలిపారు.



## ప్రాధాన్యాలను గుర్తించి పని చేయండి

**ప్రజానావ, హైదరాబాద్:** ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్‌లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
బుధవారం
23 ఏప్రిల్ 2025



# కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

- మూడేళ్లలో అధికారంలోకి వస్తాం
- అప్పుడు వారిని వదిలిపెట్టం
- లగచర్ల బాధితులకు న్యాయం చేయాలి
- లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం
- మీడియా సమావేశంలో కేటీఆర్



**ప్రజానావ, హైదరాబాద్:** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్‌ఆర్‌సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యా యాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డ లు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు.లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతు లపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శ లు చేసినట్లు కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వా నికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే ని లిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూ ములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యా నికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం

# కాశ్మీర్ ఉగ్రదాడిపై తీవ్ర దిగ్భ్రాంతి

- తీవ్రంగా ఖండించిన రాష్ట్రపతి
- ఇది హేయమైన చర్య అన్న మంత్రులు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :**జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని అత్యంత హేయమైన ఘటనగా పేర్కొన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ 'ఎక్స్' వేదికగా పోస్టులు పెట్టారు. 'పహల్గాం ఉగ్రదాడి దిగ్భ్రాంతికరం. ఇదొక క్రూరమైన, అమానవీయ చర్య. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం భయానకం. ఇది క్షమించరానిది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పోస్ట్ చేశారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అత్యంత హేయమైన ఈ చర్య వెనుక ఉన్నవారిని చట్టం ముందుకు తీసుకొస్తామని.. వారిని వదిలిపెట్టబోమన్నారు. ఉగ్రమూకల దుష్ట ఎజెండా ఎప్పటికీ విజయవంతం కాదన్నారు. ఉగ్రవాదంపై పోరాడాలనే తమ సంకల్పం దృఢమైనదన్న ప్రధాని.. అది మరింతగా బలపడుతుందని స్పష్టంచేశారు. పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉగ్రమూకల పాశవిక ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన సీఎం.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రకాల్పుల్లో పదుల సంఖ్యలో పర్యాటకులు మృతిచెందిన ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యను ఖండించారు. ఇలాంటి దొంగ దెబ్బలతో భారతీయుల ఆత్మ స్థయిర్యాన్ని దెబ్బతీ-యలేరన్నారు. ఉగ్రవాద మూకల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తూ.. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రదాడి ఘటనపై కేంద్ర పర్యటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని పిరికిపంద చర్యగా పేర్కొన్న ఆయన.. ఈ కిరాతక దాడికి పాల్పడిన వారు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఉగ్రదాడి ఘటన పట్ల కలతచెందినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జాతి మొ-త్తం ఏకతాటిపై ఉంటు-ంది. అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య అన్నారు.

## ఉగ్రదాడిని ఖండించిన ఖర్గే, రాహుల్

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీనియర్ నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఉగ్రవాదంపై పోరుకు యావద్దేశం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. "ఉగ్రదాడి పరికిపందల చర్య. ఈ దాడిలో పలువురు పర్యాటకులు మృతిచెందడం, మరికొందరు గాయపడటం కలిచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నను. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నారు. జమ్మూకశ్మీర్‌లో మామూలు పరిస్థితి నెలకొందంటూ ఉత్తుత్తి మాటలు చెప్పడానికి బదులు ప్రభుత్వం జవాబుదారీతనం తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి" అని రాహుల్ గాంధీ అన్నారు.

## లక్షిత దాడులు మానవత్వానికే మచ్చ

లక్షితదాడులు మానవత్వానికే మచ్చ అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఇలాంటి పరికిపంద చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. సరిహద్దు ఉగ్రవాదంపై పోరాటానికి యావద్దేశం ఐక్యంగా నిలబడాలని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సాన-ుభూతి తెలియజేస్తోందని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రమేశ్‌పై ఫిర్యాదు


## పౌరసత్వం లేకున్నా పోటీపై చర్య తీసుకోండి : ఆది

**ప్రజానావ, హైదరాబాద్:** వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. భారత పౌరసత్వం లేకున్నా తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెన్నమనేనిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఇప్పటికే చెన్నమనేనిపై సీడీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు వివరాలు అందించడానికి బుధవారం తమ కార్యాలయానికి రావాలని ఆది శ్రీనివాస్‌ను పిలిచారు. తన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ హైకోర్టులో సవాల్ చేయగా... ఆయన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి కొట్టివేసిన విషయం తెలిసిందే. అంతేకాదు.. కోర్టు ఆదేశంతో పౌరసత్వంపై ఫిర్యాదు చేసిన ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ.5 లక్షలను చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం ఆ నగదును చెన్నమనేని డీడీ రూపంలో అందజేశారు.

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

## మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



**ప్రజానావ, హైదరాబాద్:** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్‌ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్ల సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ అఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

# రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**ప్రజానావ, నిజామాబాద్:** నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయి-ుపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# ధరణి భారంగా మారడంతోనే భూ భారతి

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రజానావ, భువనగిరి:** ధరణి పోర్టల్ ప్రజలకు భారంగా మారిందని, అందుకే భూ భారతి తీసుకొచ్చాం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇక, నలుగురు వ్యక్తులు చేసిన చట్టమే ధరణి.. ధరణి పోర్టల్ అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని ఆరోపించారు. యాదాద్రి జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూ భారతి చట్టం అందరి ఆమోదయోగ్యంతో చేశామని తేల్చి చెప్పారు. మే 1వ తేదీ నుంచి 28 జిల్లాలోని ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా సెలెక్ట్ చేసుకుని అమలు చేస్తాం అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇక, రాష్ట్రంలో భూమి లేని నిరు పేదలకు ఇందిరమ్మ భూమి పట్టాలు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదు.. కానీ, వీఆర్ఓ వ్యవస్థ రద్దు చేశాడని మండిపడ్డాడు. అధికారులు భూ భారతి చట్టాన్ని దుర్వినియోగం చేస్తే కఠి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ భూ భారతి పోర్టల్ వాళ్ల ప్రతి ఒక్కరు సులభంగా భూ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చుని చెప్పుకొచ్చారు.

# కమలాపురం కేసు కొట్టివేతకు పాడి పిటిషన్

**ప్రజానావ, హైదరాబాద్:** కరీంనగర్ జిల్లా కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన కౌశిక్‌రెడ్డి.. ఓటర్లు తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. దీనిపై ఎన్నికల నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమలాపురం పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు నిర్వహించి అభియోగపత్రం దాఖలు చేశారు. రాజకీయ కక్షల కారణంగానే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆత్మహత్య పేరుతో ఎన్నికల ప్రచారసభలో ఓటర్లను బెదిరించారని ప్రభుత్వ తరఫు న్యాయవాది అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకే నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సాక్షులుగా ఓటర్ల వాంగ్మూలాన్ని ఎందుకు నమోదు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

# పొన్నాల ఇంట్లో చోరీ కేసు ఛేదన

## దొంగతనం చేసిన యూపివాసుల పట్టివేత

**ప్రజానావ, హైదరాబాద్:** మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ కేసును ఫిలింనగర్ పోలీసులు ఛేదించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోగా, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జనవరి 10వ తేదీన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసుకున్న ఫిలింనగర్ పోలీసులు నిందితులు ఉత్తరప్రదేశ్ కి చెందిన వారిగా గుర్తించారు. యూపీకి చెందిన రాజ్ కుమార్ పాండాతో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు, మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్92లో పొన్నాల లక్ష్మయ్య తన సతీమణి అరుణాదేవి నివాసం ఉంటు-న్నారు. జనవరి 10న సమీపంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి వెళ్లి వచ్చారు. మరుసటి రోజు ఉదయం బెడ్రూమ్ తలుపులు, కబోర్డు తెరిచి ఉన్నట్లు- గుర్తించారు. అల్మారాలో భద్రపరిచిన రూ.10లక్షల బంగారు ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు కనిపించకపోవడంతో అరుణాదేవి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# భారీ ఉగ్రదాడి

**కాశ్మీర్‌లో పెట్రేగిన ముష్కరులు**

**కాల్పుల్లో 27మంది పర్యాటకులు మృతి**

**మరో 20మంది పరిస్థితి విషమం**

**హిందూ పర్యాటకులే లక్ష్యంగా దారుణం**




**శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి పేట్రేగిపోయారు. హిందూ పర్యాటకులు లక్ష్యంగా జరిపిన కాల్పుల్లో 27మంది బలయ్యారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటకులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో విహారానికి వచ్చిన వారిపై పాశవిక దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో జమ్మూకశ్మీర్‌లో అతిపెద్ద ఉగ్ర ఘటన ఇదేనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో బైసరన్ ప్రాంతంలో ఉన్న దాదాపు 40 మంది పర్యటకులను అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఉగ్రవాదులు ఒక్కసారిగా చుట్టుముట్టారు. అనంతరం విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడ్డారు. దీంతో కొంతమంది అక్కడికక్కడే కుప్పకూలగా.. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాలతో స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. తమ వారిని కాపాడాలంటూ పలువురు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను తరలించడం కష్టమైంది. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి తరలివెళ్లాయి. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే స్థానికులు గుర్రాల సాయంతో పలువురిని తీసుకెళ్లినట్లు సమాచారం. తొలుత మృతుల సంఖ్య తక్కువగానే ఉన్నట్లు పేర్కొన్నప్పటికీ.. ప్రస్తుతం 27కి చేరినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిలో మరికొందరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. కాల్పుల ఘటనతో పహల్గాం వీధులు నిర్మానుష్యంగా మారాయి. పర్యటకులు సైతం సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లినట్లు తెలిసింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే ఈ ఘటనపై ప్రధాని మోడీ హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడారు. అమిత్ షా ఉన్నతస్థాయి విచారణచేపట్టారు. అనంతరం ఆయన ఘటనా స్థలికి బయలు దేరారు.

## సంపాదకీయం



# ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు!

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు. ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలిలో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశుద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఓఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యవతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు- జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెడధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఎపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును ఆదానీ ఎగురేసుకుపోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు- ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు కేటాయించి, ఆదాయాన్ని రాబట్టుకోవాలి.

# వెళ్లి మోదీకి చెప్పండి


**కర్ణాటక టూరిస్టులపై పాశవికంగా కాల్పులు**

**హిందువులే లక్ష్యంగా ఉగ్రదాడి**

**శ్రీనగర్, ఏప్రిల్ 22:** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో మంగళవారం ఉగ్రవాదులు టూరిస్టులను టార్గెట్ చేస్తూ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిని ప్రధాని నరేంద్రమోడీ సహా అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్ ఖండించారు. దాడికి పాల్పడినవారిని ఖచ్చితంగా శిక్షిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీ ఆదేశాల మేరకు హోం మంత్రి అమిత్ షా ఘటనా స్థలానికి బయలుదేరారు. అయితే, పక్కా ప్లాన్ ప్రకారమే ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు టూరిస్టులపై దగ్గర నుంచి కాల్పులు జరిపారు. పేరు, మతం అడుగుతూ, ఐడెంటిటీ కార్డులు చెక్ చేస్తూ చంపేశారు. ఈ దాడికి సంబంధించిన భయంకరమైన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన ఒక వ్యక్తిని కాల్చి చంపిన తర్వాత, టెర్రరిస్టులు అతడి భార్యతో మాట్లాడుతూ.. 'మోడీకి వెళ్లి ఈ విషయం చెప్పు' అని అన్నాడు. ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశాడు. శివమొగ్గకు చెందిన కుటుంబం సెలవుల్లో కాశ్మీర్ విహారయాత్రకు వెళ్లింది. మంజునాథ్ అతడి భార్య పల్లి, కొడుకుతో కాశ్మీర్ లోయకు వెళ్లారు. దాడికి సంబంధించిన విషయాలను పల్లవి వివరించారు. మేము ముగ్గురం - నేను, నా భర్త, మా కొడుకు - కాశ్మీర్‌కు వెళ్ళాము. ఇది మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో జరిగిందని నేను అనుకుంటున్నాను. మేము పహల్గామ్‌లో ఉన్నాము. అతను నా కళ్ళ ముందు అక్కడికక్కడే మరణించాడని కన్నీటి పర్యంతమైంది. ఇది ఇప్పటికీ చెడు కలలా ఉందని అన్నారు. దాడి జరిగిన వెంటను స్థానికులు తమకు సాయం చేయడానికి వచ్చారని పల్లవి చెప్పింది. తనను ముగ్గురు స్థానికులు రక్షించినట్లు చెప్పారు. దాడిలో హిందువుల్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆమె వెల్లడించారు. ముగ్గురు నలుగురు వ్యక్తులు మాపై దాడి చేశారు. నా భర్తను చంపారు, నన్ను కూడా చంపేయాలని టెర్రరిస్టులతో నేను అన్నాను. వారిలో ఒకడు, నేను నిన్ను చంపను, వెళ్లి మోడీకి ఈ విషయం చెప్పండని అన్నాడు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఒక పోస్ట్‌లో దాడిని ఖండించారు. బాధితులకు కర్ణాటక ప్రభుత్వం నుంచి సాయం చేస్తామని, అండగా నిలుస్తామని అన్నారు.

# ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు

**హోం మంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్.. ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, షా**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన ప్రధాని.. తక్షణమే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించాలని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు భారీగా ప్రాణ నష్టం వాటిల్లింది. అలాగే, అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆరా తీశారు. దాడి గురించిన వివరాలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నుంచి అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించాల్సిందిగా అమిత్ షాకు ప్రధాని మోడీ ఆదేశించారు. ఘటనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక, ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ.. బైసరన్ లోయలోకి వెళ్లిన పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారిని ఎవరినీ కూడా వదిలి పెట్టమని హెచ్చరించారు. నిందితులను న్యాయస్థానం ముందు నిలబెడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాన మంత్రి సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధితులకు సాధ్యమైనంత త్వరగా సహాయం అందిస్తామని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి తర్వాత కేంద్రమంత్రి అమిత్ షా తన ఇంట్లో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీటింగ్ లో వర్చువల్ గా జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, పోలీసులు, పారామిలిటరీ భద్రతా సంస్థ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. బైసరన్ లోయలో జరిగిన ఉగ్ర దాడి గురించి కీలక అంశాలపై చర్చించారు. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించాను. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నానని కేంద్ర హోంశాఖ మత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదంటూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

**రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకు లేదు**

**తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 :** చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
బుధవారం
23 ఏప్రిల్ 2025


# ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనాలి



- రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలి
- రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజానావ, సిరిసిల్ల:** యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలుపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తిచేయాలని సూచించారు. మన జిల్లాలో ఇప్పటివరకు 241 కొనుగోలు కేంద్రాలకు 239 కేంద్రాల ప్రారంభించి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు సిరిసిల్లలోని అపెరల్ పార్క్‌తో పాటు ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్‌మెంట్ చేయాలన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలోని అపెరల్ పార్క్‌లో ఇంటర్మీడియట్ గోదాంలో ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని సూచించారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని ఆదేశించారు.

### నాణ్యమైన ధాన్యాన్ని సరఫరా చేయాలి

రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కేంద్రాల వద్ద వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామగ్రి అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కోనుగో లు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. సిరి సిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రెండు లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జలీ బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజానావ, చందుర్తి/ రుద్రంగి:** కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తి మండలం మల్యాల, లింగంపేట గ్రామాల్లోని ఐకేపీ ఆధ్వర్యంలో, సనుగుల గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ధాన్యం విక్రయాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సరైన తేమ శాతం ఉన్న వారి ధాన్యం తూకం వేయడంలో జాప్యం చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం తరలింపులో వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.

### నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

రుద్రంగి మండలం గైదిగుట్ట తండాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణం చేసుకుంటున్న ఇండ్లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దశల వారీగా ప్రభుత్వం నుంచి డబ్బులు వస్తాయని, త్వరితగతిన లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. చందుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, డైరెక్టర్లు శంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## ధరణి ఇబ్బందులు భూ భారతితో దూరం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### రుద్రంగి, చందుర్తిలో భూ భారతి చట్టంపై అవగాహన

### హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజానావ, రుద్రంగి/ చందుర్తి:** ధరణి చట్టంతో రైతులు, ప్రజలు పడ్డ ఇబ్బందులు నూతన భూ భారతి చట్టంతో దూరం కానున్నాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై మంగళవారం రుద్రంగిలో అవగాహన సదస్సును నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ధరణి చట్టం రావడంతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడ్డారని గుర్తుచేశారు. గత పదేండ్లు అసైన్డ్ కమిటీ లేకపోవడంతో చాలా కష్టాలు పడ్డారని వివరించారు. ధరణి ఇబ్బందులు దూరం చేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రులు, నిపుణులు, అధికారులు భూ భారతి చట్టాన్ని రూపొందించారని తెలిపారు. భూముల విషయంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పడవద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆశయమని స్పష్టం చేశారు. అతి తక్కువ కాలంలోనే భూ భారతి చట్టాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్నారని తెలిపారు. వీటిలో ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించి త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నామని వెల్లడించారు. రైతును రాజును చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రుణ మాఫీ చేసిందని తెలిపారు. దాదాపు రూ. 20 వేల కోట్ల రుణ మాఫీ చేసిందని వెల్లడించారు. సన్న రకం ధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని రైతులు దీని ద్వారా దాదాపు రూ. 32కోట్ల లబ్ధి అదనంగా పొందారని విప్ వెల్లడించారు. సన్నరకం ధాన్యంతో సన్న బియ్యం పేదలు సద్వినియోగం చేసుకుంటూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ధరణి చట్టం.. భూభారతి చట్టం లోనీ వివరాలు, బేధాలను, లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, చందుర్తి తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యం



**ప్రజానావ, వేములవాడ:** ఇంటర్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించలేదని మనస్తాపానికి గురై వేములవాడ పట్టణం బద్దిపోచమ్మ వీధికి చెందిన తుమ్మనపెల్లి ఈశ్వర్ అనే యువకుడు మంగళవారం ఇంటి నుంచి వెల్లిపోయాడు. తల్లిదండ్రులు వెంటనే పోలీస్‌స్టేషన్‌లోలో ఫిర్యాదు చేయగా విద్యార్థిని ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మంగళవారం వేములవాడ పట్టణ పోలీస్, ఆర్అండ్‌బీ పర్యవేక్షణలో వేములవాడ నంది కమాన్ చౌరస్తా నుంచి ఆరెపల్లి (కోదురుపాక బ్రిడ్జి) వరకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మూల మలుపుల వద్ద ఇండికేషన్ లైట్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేసేందుకు వేములవాడ పట్టణ ఎస్ఐ రమేశ్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటరమణయ్య, డీఈ సత్తయ్య స్థలాలను పరిశీలించారు. దీనిపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

- ప్రజానావ, వేములవాడ





## వేసవి దృష్ట్యా దొంగతనాలపై పోలీసుల నజర్

### దొంగతనాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

### అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి పోలీసులకు సమాచారమివ్వాలి

### సిరిసిల్ల ఎస్పీ మహేశ్ బీ గితే

**ప్రజానావ, సిరిసిల్ల:** వేసవిలో పిల్లలకు సెలవులు ఉండటంతో చాలామంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు, ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేశ్ బీ గితే ప్రజలకు సూచించారు. వేసవి కాలంలో జరిగే చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని, రాత్రి వేళల్లో గ్రామాల్లో పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని,ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఊరికి వెళ్తున్నప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీస్ శాఖ తరఫున ప్రజలకు పలు సూచనలు చేశారు. 'ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని సూచించారు. వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి. ఎక్కడికైనా వెళ్తే బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకెళ్లాలి. ఊర్లకు, యాత్రలకు వేళున్నట్టు సోషల్ మీడియాలో పోస్ట్ చేయవద్దు. విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఐపీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చు. ఇంటిలోపల, బయట లైటు వేసి ఉంచాలి. అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు లేదా వాచ్‌మన్‌ను తప్పక ఏర్పాటు చేసుకోవాలి. సంబంధిత పోలీస్ స్టేషన్, వీపీఓ/డబ్ల్యూపీఓ కానిస్టేబుల్ సమాచారం ఇచ్చేందుకు అధికారుల మొబైల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి. ప్రజలు, పోలీసులు సమన్వయం కలిసి పనిచేస్తే చోరీలను నియంత్రించవచ్చు. ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు ప్రక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి. ఎవరైనా కాలనీలో, ఆపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక పోలీస్, లేక డయల్ 100 నెంబర్‌కు సమాచారం అందించాల' అని సూచించారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మర్రిమడ్ల గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో మంగళవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైశ్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చట్టాల గురించి అవగాహన పెంచుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని, సోషల్ మీడియాని దూరంగా ఉండాలని సూచించారు. యోగతో భావోద్వేగాలు నియంత్రణలో ఉంచుకొని చక్కగా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు, జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్, లోకదాత్ మెంబర్ చింతోజు భాస్కర్, ఆడెపు వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రా వాదనే నిజం

- బతుకమ్మ కుంటకు న్యాయం
- చారిత్రక తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు

**ప్రజానావ, అంబర్‌పేట:** అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట విషయంలో హైడ్రా వాదన నిజమైంది. సుదీర్ఘ విచారణలో నిజమే గెలిచింది. మంగళవారం సిటీ సివిల్ కోర్టు చారిత్రక తీర్పునిచ్చింది. బతుకమ్మ కుంట చెరువు కాదు.. ఆ స్థలం నాదే అని కోర్టుకెక్కిన యెడ్ల సుధాకర్ రెడ్డి వాదనలో నిజం లేదని తేల్చి చెప్పింది. యెడ్ల సుధాకర్ రెడ్డి వేసిన సివిల్ సూట్‌ను సిటీ సివిల్ కోర్టు డిస్మిస్ చేసింది. రెవెన్యూ రికార్డులు, విలేజ్ మ్యాప్‌లు, సేటిలైజ్ ఇమేజ్‌లు, సర్వే ఆఫ్ ఇండియా రికార్డుల ఆధారంగా బతుకమ్మ కుంటపై హైడ్రా తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారు. దాదాపు నెల రోజుల పాటు వాదోపవాదాల అనంతరం సిటీ సివిల్ కోర్టు జడ్జి ఎం. వెంకటేశ్వర రావు బతుకమ్మ కుంటకు ప్రాణం పోస్తూ తీర్పునిచ్చారు. ఈ తీర్పుతో బతుకమ్మ కుంట అభివృద్ధి పనులకు ఆటంకాలు తొలిగాయి. నగరంలో చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన హైడ్రాకు ఈ తీర్పు ఊతమిచ్చినట్టయ్యింది. ఈ తీర్పును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్వాగతించారు. హైడ్రా తరఫున వాదనలు వినిపించిన హైడ్రా, హెచ్ ఎండీఏ, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్




మెంబర్లు కే. అనిల్‌కుమార్, ఎస్. శ్రీనివాస్, బీ. అజయ్, ప్రభుత్వ తరఫు న్యాయవాది బీ. జనార్ధన్, హైడ్రా లీగల్ అంశాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ మోహన్, హైడ్రా న్యాయ సలహాదారు శ్రీనివాస్‌తో పాటు అతని సహచర లాయర్లను హైడ్రా కమిషనర్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశంలో హైడ్రా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నగరంలో చేపట్టిన 6 చెరువులలో బతుకమ్మ కుంట ఒకటి. హెచ్ఎండీఏ నిధులు సమకూర్చుతున్న ఈ చెరువుల అభివృద్ధి పనులు ఇప్పటికే ప్రారంభమైన విషయం విధితమే. ఫిబ్రవరి 18న బతుకమ్మకుంట అభివృద్ధి పనులను హైడ్రా ప్రారంభించింది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది. బతుకమ్మ కుంట బతికే ఉందని నిరూపించింది. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ యెడ్ల సుధాకర్‌రెడ్డి చేసిన వాదనలో పస లేదని నాడే రుజువు చేసింది.



## మాదారం నీటి సమస్య నివారణకు శాశ్వత చర్యలు

**ప్రజానావ, తాండూర్:** తాండూర్ మండలం మాదారం టౌన్‌షిప్‌లోని నీటి సమస్యకు స్థానిక నాయకులు ,అధికారులు శాశ్వత చర్యలు తీసుకున్నారు. రెండు నెలలుగా గ్రామంలో తీవ్ర నీటి సమస్య నెలకొన్న నేపథ్యంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గోలేటి ఆర్చి వద్ద స్థానికులు రాస్తారోకో చేశారు. దీంతో పాటు స్థానిక నాయకులు తాగు నీటి సమస్యను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన బెల్లంపల్లి ఏరియా జీఎం విజయ భాస్కర్ రెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న సింగరేణి అధికారులు నీటి సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. మూతపడిన ఎంవీకే -2 ఇంక్లైన్ గని సమీపంలో మంగళవారం నూతన బోరువెల్ కు భూమి పూజ చేశారు. రెండు రోజుల క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ కు సింగరేణి పైప్ లైన్ అనుసంధానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్య గురించి తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు, సింగరేణి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్టేట్స్ అధికారి సాగర్ ,సివిల్ డీజీఎం మదీనా భాష, సివిల్ సూపర్వైజర్ శ్రీనివాస్ ,అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి తిరుపతి,స్థానిక నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయాలి



**ప్రజానావ, బెల్లంపల్లి:** కార్మిక శాఖ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమాకు ఎంసీపీఐయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ వినతిపత్రం ఇచ్చారు. బెల్లంపల్లిలో దాదాపు పదివేల పైచిలుకు కార్మికులు ఉన్నారని, కార్మికుల కోసం అడ్డా మీద వాటర్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పసులేటి వెంకటేష్ అన్నారు. దాదాపు కొన్ని సంవత్సరాల నుండి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా కూలీల దాహాన్ని మాత్రం తీర్చడం లేదన్నారు. ఇప్పటికైనా బెల్లంపల్లిలో ఉన్న అడ్డా కూలీల ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## సొనాలలో దేశీదారు పట్టివేత



**ప్రజానావ, నేరడిగొండ (బోథ్):** సొనాల మండలంలోని గుర్రలతాండ గ్రామంలో కొందరు వ్యక్తులు మహారాష్ట్రకి చెందిన దేశీదారు లిక్కర్ అమ్ముతున్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్సై సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అదే క్రమంలో చౌహాన్ సంజీవ్,చౌహాన్ కల్పన అనే వ్యక్తులు మహారాష్ట్ర కు చెందిన దేశీదారు అమ్ముతుండగా పట్టుబడ్డారు.వారి ఇద్దరి వద్ద సుమారు 90 ఎంఎల్ పరిమాణం గల 105 బాటిల్స్ లభించునట్లు ఎక్సైజ్ ఎస్సై జుల్ఫీకర్ అహ్మద్ తెలిపారు.వాటిని స్వాదిన పర్చుకొని, వారిద్దరినీ అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై విజయలక్ష్మి సిబ్బంది బాపురావు, కార్తీక్, మౌనిక ,అరుణ, మయూరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా దేసిదారు,నాటు సారా కలిగి ఉన్న ,అమ్మిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## రైతులు ఆందోళన చెందవద్దు

**వడగళ్ల వానతో నష్ట పోయిన వారిని ఆదుకుంటాం ● విప్ ఆది శ్రీనివాస్**

**ప్రజానావ/ కోనరావుపేట:** రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని వడగళ్ల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్ పూర్, గ్రామంలో సోమవారం కురిసిన ఆకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. వడగళ్ల వర్షంతో ఎగ్లాస్‌పూర్ గ్రామంలో సుమారు 150 ఎకరాలు, కోనరావుపేటలో 40 ఎకరాలతో పాటు మండలవ్యాప్తంగా సుమారు 260 ఎకారాల వరకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. రైతులకు జరిగిన నష్టాన్ని తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. నష్టపోయిన రైతులను అన్నివిధాలా ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను అన్నిరకాలుగా మోసం చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి,ఎంపీడీవో శంకర్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్, ఏడీఏ రామారావు, మండల వ్యసాయాధికారి సందీప్, ఏఈఓలు సహజ, రమేశ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి ప్రభాకర్, డైరెక్టర్లు నాయిని ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, బాషేట్టి నాగరాజు, మంథాల లింబయ్య, నాయకులు నరసింహ చారి, పసుల పోచయ్య, బొయిని దేవరాజు, రైతులు తదితరులున్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్ రావు**



**ప్రజానావ, కోనరావుపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో సోమవారం కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను బీజేపీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి డా. చెన్నమనేని వికాస్ రావు మంగళవారం పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, జరిగిన నష్టానికి తక్షణమే ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. ఫసల్ బీమా పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రైతుకు వచ్చే ప్రయోజనాలు వారికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం చూడాలన్నారు. అదేవిధంగా పంట బీమా, పండించిన ప్రతి రైతుకూ అందాలని.. మార్కెట్ లో ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు వేసి తీసుకువెళ్లి ఈ అకాల వర్షాల నుంచి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాలకార్ బాలాజీ, గొట్టే రామచంద్రం, మోత్కు మోహన్, నాగరాజు, పల్లం అన్నపూర్ణ, జితేందర్ రెడ్డి, కాసాల మల్లేశం, దుర్గం దిలీప్ తదితరులు పాల్గొన్నారు.




## ఆ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

- కాగజ్ నగర్ లో కదం తొక్కిన ముస్లింలు

**ప్రజానావ, కాగజ్ నగర్:** వక్ఫ్‌సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ఆ బిల్లును వెనక్కి తీసుకోవాల్సిందే ముస్లింలు కదం తొక్కారు. మంగళవారం కాగజ్ నగర్ లో ముస్లింలు, అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ తీశారు. ఈ ర్యాలీ స్థానిక జామా మసీదు నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో వక్ఫ్ అమెండ్మెంట్ ఆక్ట్ 2025 కి వ్యతిరేకంగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. దీనికి వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవర్ణ చట్టం ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామ అని హెచ్చరించారు. అనంతరం రాజ్యాంగ పుస్తకాన్ని అడిషనల్ ఎస్పీకు బహుమతిగా ఇచ్చారు. అనంతరం సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా ను వక్ఫ్ ఆమెంట్మెంట్ బిల్లును రద్దు వెనక్కి తీసుకోవాలని కోరుతూ మెమోరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు కన్వీనర్ మహ్మద్ హాజీ, ప్రెసిడెంట్ జామా మస్జిద్ కాగజ్‌నగర్ టౌన్, కో-కన్వీనర్లు మొహమ్మద్ బషీరుద్దీన్ జమాతే ఇస్లామీ హింద్ కాగజ్ నగర్ టౌన్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్ అహ్మద్, సద్దాం హుస్సేన్,కాంగ్రెస్ నాయకులు యూసుఫ్ ఖాన్,అహసన్,ముబారక్ హుస్సేన్ , మొహమ్మద్ అబ్దుల్ ముబీన్ ఎంఏఎం పార్టీ టౌన్ ప్రెసిడెంట్, జావీద్ మల్నాస్,కాగజ్‌నగర్, మౌలానా ముబీన్ కస్మి,ముఫ్తీ సలాం ఖాన్, మొహమ్మద్ అరిఫుద్దీన్ ఖాజీ కాగజ్‌నగర్ టౌన్ , మొహమ్మద్ ఇమాముద్దీన్ , మొహమ్మద్ ఇర్ఫత్, పొన్న రమేష్,సాయి కృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ , డోంగ్రే.సంతోష్ ,డోంగ్రే సునీల్ కుమార్, ముంజం ఆనంద్ కుమార్ సీపీఎం,ఇల్ముల్ హక్ , పట్టణం లోని అన్ని మస్జిద్ ఇమామ్ లు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఏళ్ల కల

- రూ.10 కోట్లతో అగ్రహారం కాలేజ్ కి బాలికల హాస్టల్ మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని అగ్రహారం డిగ్రీ కళాశాలలో బాలికల హాస్టల్ నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఎడ్యుకేషన్ కమిషనర్ ఉత్తర్వుల జారీ చేశారు. కాగా గతంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థినులు కళాశాలలో హాస్టల్ వసతి సరిగ్గా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, హాస్టల్ నిర్మాణం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి బాలికల హాస్టల్ నిర్మాణం కోసం రూ.10 కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగింది. కాగా బాలికల హాస్టల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి రైతుకు భూ భారతి గురించి వివరించాలి

**రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ప్రజానావ, మంచిర్యాల:** భూసమస్యల పరిష్కారం రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్ చట్టంలో పొందపరిచిన హక్కులు, అంశాలను ప్రతి రైతు కు వివరించాలని రాష్ట్ర రవాణా గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి సీఎస్‌శాంతి కుమారి, ఇతర ఉన్నత అధికారులతో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పైలెట్ మండలాలలో రెవెన్యూ సదస్సులు అవగాహన సదస్సులు నిర్వహణ పైలెట్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు మిగతా గ్రామాలలో అర్హుల జాబితా రూపకల్పన అంశాలకు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో అదనపు కలెక్టర్ సభావాత్ బన్సీలాల్, హౌసింగ్ పీడీ బన్సీలాల్ సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
బుధవారం
23 ఏప్రిల్ 2025






# లక్నో ఖేల్ ఖతం!



## ఆడుతూ పాడుతూ గెలిచేసిన ఢిల్లీ!!

- ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం
- మరోసారి ఓడిపోయిన లక్నో

**లక్నో:** రివేంజ్ గేమ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఘోర పరాభవాన్ని చవిచూసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ చేతులెత్తేసింది. బౌలర్లు కట్టడి చేసినప్పటికీ స్కోర్ లేకపోవడంతో ఓటమి తప్పలేదు. ఇకానా క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. లక్నో సూపర్ జెయింట్స్ అందించిన 160 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ ఓవర్లలో ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ పోరెల్, కరుణ్ నాయర్ తొలి వికెట్‌కు 36 పరుగులు జోడించారు. కరుణ్ నాయర్ తొమ్మిది బంతుల్లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 15 పరుగులు చేసి భారీ షాట్‌కు ప్రయత్నించి బౌల్డ్ అయ్యాడు. మరో ఓపెనర్ అభిషేక్ పోరెల్ 36 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 51 పరుగులు చేసి అవుటయ్యాడు.

**కేఎల్ క్లాస్ ఇన్నింగ్స్**

కేఎల్ రాహుల్ లో స్కోరింగ్ మ్యాచ్‌లో నిదానంగా ఆడుతూ స్కోర్ బోర్డును ముందుకు తీసుకెళ్లాడు. సింగిల్స్, డబుల్స్‌తో పాటు అప్పుడప్పుడు ఫోర్లు, సిక్సర్లు బాదాడు. ఈ సీజన్‌లో మూడో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న కేఎల్ రాహుల్ 42 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 57 పరుగులు చేశాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ తనదైన స్టయిల్‌లో లక్నో బౌలర్లను బాదేశాడు. బౌండరీలే లక్ష్యంగా విరుచుకుపడిన అక్షర్ పటేల్ 4 సిక్సర్లు బాదాడు. 20 బంతులు ఆడిన అక్షర్ 34 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ నాటౌట్‌గా నిలవడంతో ఢిల్లీ క్యాపిటల్స్ కేవలం రెండు వికెట్లే కోల్పోయి 17.5 ఓవర్లలోనే 160 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

అంతకుముందు 20 ఓవర్లు ఆడిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఓపెనర్లు ఎయిడెన్ మర్క్రర్ 52, మిచ్ మార్ష్ 45 పరుగులు చేసినప్పటికీ మిగతా బ్యాటర్లు రాణించలేక పోయారు. పూరన్, అబ్దుల్ సమద్ సింగిల్ డిజిట్ స్కోర్స్‌కే పెవిలియన్ బాట పట్టగా.. ఆఖర్లో వచ్చిన పంత్ డకౌట్ అయ్యాడు. ఆయుష్ బదోనీ 21 బంతుల్లో 36 పరుగులు చేయగా, డేవిడ్ మిల్లర్ 15 బంతుల్లో 14 పరుగులు మాత్రమే చేశాడు.

లక్నోపై విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ ఈ సీజన్‌లో ఆరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. మొత్తం ఎనిమది మ్యాచ్‌లు ఆడిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు గెలిచి, రెండు ఓడింది. లక్నో సూపర్ జెయింట్స్ తాను ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో ఐదు గెలిచి, నాలుగు ఓడింది. పాయింట్ల పట్టికలో ఢిల్లీ క్యాపిటల్స్ రెండో స్థానంలో ఉండగా, లక్నో ఐదులో కొనసాగుతోంది.



## రాజస్థాన్ రాయల్స్‌లో ఫిక్సింగ్ దుమారం

**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో భాగంగా శనివారం(ఏప్రిల్ 19) రాజస్థాన్ రాయల్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరిగింది. చివరి వరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో రెండు పరుగులు తేడాతో లఖ్‌నవూ విజయం సాధించింది. అయితే రాజస్థాన్ రెండు రన్స్ తేడాతో ఓడిపోవడం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. దీనిపై రాజస్థాన్ క్రికెట్ అసోషియేషన్–ఆర్‌సీఏ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ జయ్‌దీప్ బిహాని అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్ ఫలితాలపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని, టాంపరింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. జట్టు ఆటపై అనుమానాలు లేవనెత్తడమే కాకుండా ఆర్‌ఆర్ ఫ్రాంచైజీ, రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్, బీసీసీఐపై ఆరోపణలు గుప్పించారు. ఐపీఎల్ సంబంధిత కార్యకలాపాల నుంచి ఆర్‌సీఏ అడ్‌హాక్ కమిటీని పక్కన పెట్టాలని కుట్ర పన్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు క్రీడా ప్రపంచంలో తీవ్ర దుమారం రేపాయి. బిహాని వ్యాఖ్యలపై రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ ఫ్రాంచైజీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, క్రీడా శాఖ కార్యదర్శికి అధికారికంగా ఫిర్యాదు చేసింది. బిహానిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరింది. అయితే తాజాగా ఆ వ్యాఖ్యలపై రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ స్పందించింది. బిహాని చేసిన వ్యాఖ్యలను తప్పుడు, నిరాధార కామెంట్లుగా కొట్టిపారేసింది. ఆర్ ఆర్ టీమ్‌కు చెందిన ఓ అధికారి దీప్‌రాయ్ ఈ మేరకు బిహానీ వ్యాఖ్యలను తోసిపుచ్చుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. బిహాని వాదనలపై ఆర్‌ఆర్ యాజమాన్యం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ చేసిన అన్ని ఆరోపణలను మేము తిరస్కరిస్తున్నాము. ఇటువంటి బహిరంగ ప్రకటనలు తప్పుదారి పట్టించడమే కాకుండా రాజస్థాన్ రాయల్స్, రాయల్ మల్టీ స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్, ఖ్యాతి, విశ్వసనీయతకు తీవ్ర నష్టం కలిగించా యి. అవి క్రికెట్ సమగ్రతను కూడా దెబ్బతీశాయి" అని పేర్కొంది. రాష్ట్ర క్రికెట్ సంఘం, ప్రభుత్వంతో తమకు 18 సంవత్సరాల భాగస్వామ్యం ఉందని ఆర్‌ఆర్ నొక్కి చెప్పింది. బీసీసీఐ మార్గదర్శకాలకు పూర్తి కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపింది. ప్రస్తుత సీజన్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించేందుకు అధికారిక హక్కులను రాజస్థాన్ స్పోర్ట్స్ కౌన్సిల్‌కు ఇచ్చింది బీసీసీఐ. ఈ టోర్నీని విజయవంతంగా నిర్వహించడానికి– రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో కౌన్సిల్, రెండింటితో సమన్వయంతో పనిచేస్తున్నామని ఆర్‌ఆర్ స్పష్టం చేసింది.

## అమిత్ మిశ్రాపై గృహ హింస కేసు

- పరిహారంగా కోటి రూపాయలు డిమాండ్



**న్యూఢిల్లీ:** తన వ్యక్తిగత జీవితం గురించి వస్తున్న వార్తలపై భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత అమిత్ మిశ్రా వివరణ ఇచ్చారు. క్రికెటర్ అమిత్ మిశ్రా భార్య గృహ హింస కేసు నమోదు చేసి పరిహారంగా కోటి రూపాయలు డిమాండ్ చేసిందని వార్తల్లో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో క్రికెటర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా ఈ మొత్తం విషయంలో స్పష్టత ఇచ్చాడు. తనపై వస్తున్న వార్తలన్నీ అబద్ధమని చెబుతూ అమిత్ మిశ్రా నిరాశను వ్యక్తం చేశాడు. అమిత్ మిశ్రా ఎక్స్(ట్విట్టర్) వేదికగా.."మీడియాలో ప్రసారం అవుతున్న వార్తలతో చాలా నిరాశ చెందాను. నేను ఎప్పుడూ మీడియాను గౌరవిస్తాను, కానీ వార్తలు కచ్చితమైనవే అయినప్పటికీ ఉపయోగించిన ఫోటో నాది, ఇది పూర్తిగా తప్పు. నాకు ఆపాదించబడని కథనాలకు నా ఫోటోను ఉపయోగించడాన్ని వెంటనే ఆపాలి. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవలసి వస్తుంది." అని అమిత్ మిశ్రా హెచ్చరించారు. అమిత్ మిశ్రా భారత్ తరఫున 22 టెస్టుల్లో 76 వికెట్లు, 36 వన్డేల్లో 64 వికెట్లు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 16 వికెట్లు పడగొట్టడం గమనార్హం. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 152 మ్యాచ్‌ల్లో 535 వికెట్లు పడగొట్టాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్‌లో అంతగా విజయవంతం కాలేదు. ఇది కాకుండా అమిత్ మిశ్రా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో అత్యంత విజయవంతమైన బౌలర్లలో ఒకరు. అమిత్ మిశ్రా 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 3 హ్యాట్రిక్‌లు ఉన్నాయి. 2008లో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున డెక్కన్ ఛార్జర్స్‌పై , 2011లో పంజాబ్ కింగ్స్‌పై డెక్కన్ ఛార్జర్స్ తరఫున, 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున పుణె వారియర్స్‌పై హ్యాట్రిక్ సాధించాడు. అమిత్ మిశ్రా చివరిసారిగా ఐపీఎల్ 2024 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడాడు.



## కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఐదు గెలవాల్సిందే!!

**కోల్‌కతా:** ఐపీఎల్ 2025 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) పరాజయాల పరంపర కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లో కేకేఆర్ ఓటమిపాలైంది. గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన కేకేఆర్ 39 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 198 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్(55 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 90), సాయి సుదర్శన్ (36 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించగా.. జోస్ బట్లర్(23 బంతుల్లో 8 ఫోర్లతో 41 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా, హర్షిత్ రాణా, ఆండ్రీ రస్సెల్ తలో వికెట్ తీసారు. అనంతరం కేకేఆర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులే చేసింది. అజింక్యా రహానే(36 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 50) మినహా అంతా విఫలమ య్యారు. వెంకటేశ్ అయ్యర్(14), రింకూ సింగ్(17), ఆండ్రీ రస్సెల్(21), రమణ్ దీప్ సింగ్(1) వైఫల్యం కేకేఆర్ కొంపముంచింది. గుజరాత్ బౌలర్లలో మహమ్మద్ సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్ సుందర్, సాయి కిషోర్ తలో వికెట్ తీయగా.. ప్రసిధ్ కృష్ణ, రషీద్ ఖాన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఇది కేకేఆర్‌కు ఐదో పరాజయం. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్.. మూడు విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్స్ టేబుల్‌లో ఏడో స్థానంలో కొనసాగుతోంది.

**మెరుగ్గా నెట్‌రన్‌రేట్**

కేకేఆర్ నెట్‌రన్‌రేట్ (0.212)మెరుగ్గానే ఉంది. ఈ సీజన్‌లో కేకేఆర్ ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ 6 మ్యాచ్‌ల్లో ఐదు గెలవాలి. అప్పుడే 16 పా యింట్లతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒక్క మ్యాచ్ ఓడినా.. ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. మూడు ఓడితే మాత్రం అధికా రికంగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది. కేకే ఆర్ తమ తదుపరి మ్యాచ్‌లను పంజాబ్ కింగ్స్(ఏప్రిల్ 26), ఢిల్లీ క్యాపిటల్స్(ఏప్రిల్ 29), రాజస్థాన్ రాయల్స్(మే 4), సీఎస్‌కే(మే7), సన్‌రైజర్స్ హైదరాబాద్(మే 10), ఆర్‌సీబీ(మే 17)లతో తలపడ నుంది.

## సొంతగడ్డ పిచ్ లపై వివాదాస్పద వ్యాఖ్యలు

**కామెంటేటర్లు భోగ్లే, డౌల్ లపై చర్యలు**

**ముంబై:** ఐపీఎల్ కామెంటేటర్లు సైమన్ డౌల్, హర్షా భోగ్లే లపై అనధికార నిషేధం పడినట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా కోల్ కతా నైట్ రైడర్స్ ఆడే మ్యాచ్ ల్లో ఈ ప్రభావం ఉండనున్నట్లు తెలుస్తోంది. కేకేఆర్ సొంతగడ్డ అయిన కోల్ కతా ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో వీరిద్దరి ప్రవేశానికి బెంగాల్ క్రికెట్ సంఘం (క్యాబ్) ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. ఈడెన్ గా ర్డెన్స్ పిచ్ పై గతంలో వీరిద్దరూ చేసిన వ్యాఖ్యల నేపథ్యం లోనే ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. సోమవారం గుజరాత్ టైటాన్స్, కేకేఆర్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో వీరిద్దరూ కామెంటరీ ప్యానెల్లో కనిపించలేదు. గతంలో వీరు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈడెన్ లో మ్యాచ్ ల సందర్భంగా ఈ ఇద్దరు కామెంటేటర్లను నిషేధించాలని క్యాబ్ కార్యదర్శి నరేశ్ ఓజా లేఖ రాశారు. ఈ నేపథ్యంలో బీసీసీఐ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. సొంతగడ్డపై ఆడుతున్న జట్ల విషయంలో వీరిద్దరూ గతంలో వ్యాఖ్యలు చేశారు. సొంతగడ్డపై మ్యాచ్ ఆడుతున్నప్పుడు ఆయా జట్లకు అనుకూలంగా పిచ్ ను రూపొందించాల్సిన బాధ్యత ఆయ క్రికెట్ సంఘాల క్యూరెటర్లదేనని డౌల్ వ్యాఖ్యానించాడు. స్టేడియాన్ని అద్దెకి తీసుకుని, కోట్లాది రూపాయలు ఫీజుల, ఇతర రుసుములను ఆయ జట్లు చెల్లిస్తుంటాయని పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో సొంతగడ్డకు మేలు చేకూర్చేలా పిచ్ ను రూపొందించాలని డౌల్ వ్యాఖ్యానించాడు. అలా వీలు కాకపోతే తమ వేదికపు వేరే చోటకి మార్చుకోవచ్చని సూచించాడు. ఒక సొంతగడ్డపై అనుకూలమైన పిచ్ రూపొందించాల్సిన బాధ్యత ఆయ క్రికెట్ సంఘాలదేనని భోగ్లే వ్యాఖ్యానించాడు. ఇలా జరగని నేపథ్యంలోనే కేకేఆర్ మ్యాచ్ లు ఓడిపోతోందని నర్మగర్భంగా వ్యాఖ్యానించాడు. ఒక సొంతగడ్డపై తమకు అనకూలంగా పిచ్ లు రూపొందించడం లేదని చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ జట్లు గతంలో ఆరోపించాయి. ముఖ్యంగా స్పిన్ ఫ్రెండ్లీ పిచ్ లను రూపొందించాలని కోరగా, క్యాబ్ క్యూరేటర్ సుయాన్ ముఖర్జీ అందుకు విరుద్ధమైన పిచ్ ను ఇచ్చాడని కేకేఆర్ కెప్టెన్ అజింక్య రహానే గతంలో అసహనం వ్యక్తం చేశాడు . వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్, మొయిన్ అలీ తదితర వరల్డ్ క్లాస్ స్పిన్నర్లు ఉన్న నేపథ్యంలో స్పిన్ కు అనుకూలమైన పిచ్ రూపొందించాలని కేకేఆర్ కోరుతోంది. అయితే బీసీసీఐ గైడ్ లైన్ల మేరకు పిచ్ ను రూపొందిస్తామని ముఖర్జీ పేర్కొంటుండటంతో ఈ తకరారు వచ్చింది. తాజాగా ఇది కామెంటేటర్లపై ఎఫెక్ట్ చూపించింది.

## 'లీడింగ్ క్రికెటర్లు'గా బుమ్రా, స్మృతి మంధాన

**మరో అరుదైన ఘనత సాధించిన క్రికెటర్లు**



**ముంబై:** ప్రపంచంలోనే మేటి క్రికెటర్లలో ఒకడైన టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మరో అరుదైన ఘనత సాధించాడు. 'విస్డెన్ లీడింగ్ క్రికెటర్స్ ఇన్ ది వరల్డ్' లిస్ట్‌లో చోటు సంపాదించాడు. బుమ్రాతో పాటు మహిళా క్రికెటర్ స్మృతి మంధాన కూడా ఈ జాబితాలో చోటు సంపాదించింది. ఈ మేరకు విస్డెన్ క్రికెటర్స్ అల్మనాక్ 2024 ఎడిషన్ మంగళవారం విడుదలైంది. విస్డెన్ క్రికెటర్స్ అల్మనాక్‌ను, విస్డెన్ అని కూడా అంటారు. దీన్ని క్రికెట్ బైబిల్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రతి ఏడాది యూనైటెడ్ కింగ్‌డమ్‌లో ప్రచురితమయ్యే ఒక క్రికెట్ రిఫరెన్స్ బుక్ 2013 నుంచి 2018 వరకు విస్డెన్ ఇండియన్ ఎడిషన్ కూడా ప్రచురితమయ్యేది. సురేశ్ మీనన్ ఎడిటర్‌గా వ్యవహరించేవారు. అయితే 2019, 2020కి గానూ ఒకటే ఎడిషన్ పబ్లిష్ చేసి– అనంతరం నిలిపివేశారు. ఇక 1998 నుంచి 2005 వరకు విస్డెన్ ఆస్ట్రేలియా ఎడి షన్ పబ్లిష్ అయ్యింది. ఇక బుమ్రా విషయానికొస్తే, ఈ ఫాస్ట్ బౌలర్ 2024లో అద్భుత ప్రదర్శన చేశాడు. క్రికెట్ చరిత్రలో 20 కన్నా తక్కువ సగటుతో 200 వికె ట్లు పడగొట్టిన తొలి టెస్టు బౌలర్‌గా రికార్డు సృష్టిం చాడు. 2024లో బుమ్రా 21 మ్యాచ్‌ల్లో 13 సగటుతో 86 వికెట్లు తీశాడు. టీ20 వరల్డ్ కప్ 2024లో టీమ్ ఇండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం లోయర్ బ్యాక్ గాయంతో టీమ్ నుంచి బయటకు వచ్చాడు. అప్పటినుంచి బుమ్రా మళ్లీ ఏ మ్యాచ్‌లు ఆడలేదు. కాగా, గాయం నుంచి కోలుకుని ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్‌లో ముంబయిలో తరఫున గేమ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. టీమ్ఇండియా మహిళా జట్టు ఓపెనర్ స్మృతి మంధాన కూడా 2024లో అద్భుత ప్రదర్శన చేసింది. ఈ ఏడాదిలో అన్ని ఫార్మట్లలో కలిపి 1659 పరుగులు చేసింది. తద్వారా అంతర్జాతీయ క్రికెట్ ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు సాధించిన మహిళ క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఇదే సమయంలో స్మృతి మంధాన నాలుగు వన్డే సెంచరీలు బాదడం మరో మైలురాయి. ఇక 2024 జూన్‌లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన టెస్టులో రెండో టెస్టు సెంచరీని(149) నమోదు చేసింది. వీరిద్దరితో పాటు వెస్టిండీస్ బ్యాటర్ నికొలస్ పూరన్‌ను లీడింగ్ టీ20 ప్లేయర్ ఇన్ ది వరల్డ్‌గా విస్డెన్ పేర్కొంది. 2024లో, పూరన్ 21 మ్యాచ్‌ల్లో 25.77 సగటు, 142.33 స్ట్రైక్ రేట్‌తో 464 పరుగులు చేశాడు. పూరన్ ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్‌లో ఎనిమిది మ్యాచ్‌ల్లో 368 పరుగులు చేసి, 50 కంటే ఎక్కువ సగటుతో రెండవ అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్‌గా కొనసాగుతున్నాడు.


ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# ఈసారి ఏఐ చిత్రాలకు కూడా అవార్డు

సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది. ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ ప్రక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.



# రావు బహదూర్‌గా సత్యదేవ్

యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధ్ధంగా విచిత్రంగా ఉ ంటుందని తెలుస్తోంది. దాదాపు రూ. 25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.



# ప్రశాంత్ నీల్‌కు భారీగా రెమ్యూనరేషన్

## ఎన్టీఆర్ మూవీకి డిమాండ్ చేస్తున్న నీల్

దేవర' లాంటి ఒక బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో ఓసినిమా తెరకెక్కుతన్న విషయం తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఇక ఎన్టీఆర్ లేకుండానే ప్రశాంత్ నీల్ రామోజీ ఫిల్మ్ సిటీలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు. ఇప్పుడు తదుపరి షెడ్యూల్‌లో జూనియర్ ఎన్టీఆర్ కూడా జాయిన్ అయ్యాడు. ప్రస్తుతం మంగళూరులో ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ జరుగుతోంది. సినిమాకు అత్యంత కీలకమైన ఈ షెడ్యూల్‌లో ఒక యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేయబోతున్నారు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఈ సినిమాకు ఎన్టీఆర్‌తో పాటు- ప్రశాంత్ నీల్ కూడా భారీ ఎత్తున రెమ్యూనరేషన్ అందుకోబోతున్నారు. హోంబాలే బ్యానర్ నుంచి బయటకు వచ్చి ప్రశాంత్ నీల్ చేస్తున్న మొదటి సినిమా కావడంతో కాస్త గట్టిగానే రెమ్యూనరేషన్ డిమాండ్ చేశాడని టాక్. దానికి మైత్రి మూవీ మేకర్స్ కూడా ఒప్పుకుంది. ఒక పక్క మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుండగా, హీరో తరఫున ఎన్టీఆర్ ఆర్ట్స్ కూడా సహ-నిర్మాణ సంస్థగా వ్యవహరిస్తుంది. సరిగ్గా ఇదే సమయంలో ఒక టాప్ బాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ అయిన టీసిరీస్ కూడా ఈ ప్రాజెక్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చింది. బాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మేరకు, ఈ సినిమాలో టీసిరీస్ సంస్థ పెట్టుబడులు పెట్టినందుకు గానూ, నాన్-థియేట్రికల్ రైట్స్ దక్కించుకో బోతున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాజెక్టుల నుంచి మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు- టీసిరీస్ కలిసి పనిచేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలో వైల్డ్ కార్డ్ ఎంట్రీ-ఇచ్చినట్లు- తెలుస్తోంది.

# ప్రభాస్‌కు తల్లి కావాలనుంది

## అలనాటినటి జరీనావహాబ్ కోరిక

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్ జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ- వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటు-లతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరి-కై-న ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం మే నెలలో విడుదల కానుంది.



# మహేశ్‌బాబుకు ఈడీ నోటీసులు

## ఈ నెల 28న విచారణకు రావాలన్న దర్యాప్తు సంస్థ

ప్రజానావ, ఖైరతాబాద్: టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. తమ ఎదుట విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొంది. గత వారంలో రెండు రోజుల పాటు సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూపులపై ఈడీ దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ సంస్థల ప్రాజెక్టులకు మహేశ్ ప్రచారకర్తగా వ్యవహరించారు. వీటి ప్రచారానికి గానూ ఆయన భారీగా పారితోషకం అందుకున్నట్లు సమాచారం. ఇక సాయి సూర్య డెవలపర్స్‌కు చేసిన ప్రచారానికి రూ. 5.9 కోట్లు మహేశ్ అందుకున్నారు. ఈ ప్రమోషన్ కింద రూ. 2.5 కోట్ల నగదు, రూ. 3.4 కోట్లు చెక్ రూపంలో ఆయన అందుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆయన



ఇన్‌ఫ్లుయెన్స్ చేశారనే అభియోగంపై ఈడీ నోటీసులు జారీ చేసింది. తొలుత 27న విచారణకు రావాలని ఈడీ నోటీసులు పంపింది. అయితే.. ఆరోజు ఆదివారం కావడంతో ఆ మ-రుసటిరోజు (28వ తేదీన) ఉదయం 11గంటలకు విచారణకు రావాలని కోరింది. సంబంధిత గ్రూపులతో జరిగిన లావాదేవీలపై ఈడీ ఆయన్ని ప్రశ్నించే అవకాశం ఉంది.




Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**